విద్యార్థులకు సీల్డ్‌ల పంపిణీ

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎంఈవో విజయ్‌కుమార్

జన్నారం, ఫిబ్రవరి 8 : జన్నారం ప్రభత్వ బాలుర పాఠశాలలో శనివారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్ సీల్డ్‌లు పంపిణీచేశారు. కిష్టాపూర్ పాఠశాలకు చెందన ఆకుల అన్వేష్, వీ నరేందర్, కొత్త అనిల్ ప్రథమ స్థానంలో.., బాదంపెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జాడి శ్రీవాషి, బండ విజయలక్ష్మి, రాకేశ్ ద్వితీయ స్థానంలో.., చింతగూడ ఉన్నత పాఠశాలకు చెందన జే నిహారిక, ఎం నందిని, జే గంగాభవాణి, నందిని తృతీయ బహుమతులు అందుకున్నారు. అనంతరం గణితఫోరం సభ్యులు జాడి రాజన్న ఆధ్వర్యంలో హెచ్ఎంలుగా ఉద్యోగోన్నతి పొందిన బీ శ్రీనివాస్, కే శ్రీనివాస్, అజయ్, రామన్న, మురళీదర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, అర్ విద్యాసాగర్, గోవర్ధన్, దేవ్‌సింగ్, కందుల తిరుపతి పాల్గొన్నారు.

కృష్ణారావు వర్ధంతి వేడుకలు

కృష్ణారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 8 : మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ కృష్ణారావు వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాథ, వృద్ధాశ్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణారావు సతీమణి రాచకొండ మంజుల, సోదరుడు రాచకొండ వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ, తాజ్‌బాబా, జాకీర్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

రెబ్బెన, ఫిబ్రవరి 8 : తహసీల్ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో అధికారులు, సిబ్బంది మర్యాదగా ప్రవర్తించి, పనులు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే అన్నారు. రెబ్బెన తహసీల్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులు, భూ భారతి(ధరణి) దరఖాస్తుల నిర్వహణను పరిశీలించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత గడువులోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్, విరాసత్, పాలు పంపకం కోసం వచ్చే స్లాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు ఉన్నారు.

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

మందమర్రి, ఫిబ్రవరి 8 : మందమర్రి మున్సిపాలిటీ ప్రజలు ఆస్తి పన్ను, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజు సకాలంలో చెల్లించాలని కమిషనర్ తుంగ పిండి రాజలింగు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్తి పన్నులను మార్చి 31వ తేదీలోగా చెల్లించి అభివృద్ధికి సహకరించాలని, లేకపోతే పురపాలక చట్టం ప్రకారం ప్రతి నెలా రెండు శాతం వడ్డీ భారం పడుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తిపన్నులు, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇతర వాణిజ్య పన్నులు ఇండ్ల వద్దకు వస్తున్న బిల్ కలెక్టర్ గానీ, వార్డు అధికారులకు చెల్లించాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★కాగజ్‌నగర్ పట్టణంలోని Petrol Pump Areaలో గల Medical Shopలో పని చేయుటకు అనుభవజ్ఞులు కావలెను. వివరాలకు సంప్ర॥ సెల్: 90102 93360.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
ఖమ్మం: 91827 77671, 91827 77677

'అమరవాది'కి ప్రమాదం

సింగరేణి నిర్లక్ష్యం.. చెరువుకు శాపం

- ఆర్కేపీ ఓసీపీ ఓబీ నుంచి ఓండ్రుమట్టి మేటలు
- యేటేటా తగ్గుతున్న విస్తీర్ణం.. నీటి నిల్వలు
- ఆందోళన చెందుతున్న ఆయకట్టు రైతులు, మత్స్యకారులు
- పదేళ్లుగా విన్నవిస్తున్నా పట్టించుకోని అధికారులు
- పూడిక తీసి ఆదుకోవాలని రైతులు, మత్స్యకారుల వేడుకోలు



ఆర్కేపీ ఓసీపీ ఓండ్రుమట్టి పూడికతో నిండిన చెరువు

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది చెరువుకు ప్రమాదం పొంచి ఉన్నది. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం.. దాని మనుగడకే ముప్పు తెచ్చిపెడుతున్నది. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఓబీ డంప్ యార్డుతో ఏడాదికేడాది విస్తీర్ణం కుదించుకుపోతున్నది. యేటేగా వర్షాలకు ఓబీ డంప్ నుంచి ఓండ్రు మట్టి మేటలు వేసి మైదానాన్ని తలపిస్తున్నది. ఓసీపీ ఏర్పడకముందు 50 ఎకరాల విస్తీర్ణం.., 5 కిలోమీటర్ల క్యాచ్‌మెట్.., 250 ఎకరాల ఆయకట్టుతో ఉన్న చెరువు.. ఆ తర్వాత సుమారు 15 ఎకరాలకు తగ్గి కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. దీంతో దీనిపై ఆధారపడి బతుకుతున్న రైతులు, మత్స్యకారులు, గ్రామస్తుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. - రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 8

మోకాలు లోతు నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులు

మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది చెరువు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంతో కనుమరుగయ్యే పరిస్థితి చేరింది. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఓబీ డంప్‌యార్డు అశనిపాతంలా తయారైంది. రామకృష్ణాపూర్ ఉపరితల బొగ్గుగని ఏర్పడక ముందు సుమారు 50 ఎకరాల విస్తీర్ణం కల్గి ఉండేది. 5 కిలోమీటర్ల క్యాచ్‌మెట్ ఏరియాతో ఉండేది. ఓసీపీ ఆవిర్భావం తర్వాత దీని విస్తీర్ణం సుమారు 15 ఎకరాలకు కుదించుకుపోయింది. ఈ చెరువు కింద ఆనాడు 250 ఎకరాల ఆయకట్టు రైతులతో, మత్స్యకారుల కుటుంబాలతో అమరవాది గ్రామం కలకలాడేది. కాగా, మత్స్య సంపదపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకార కుటుంబాలు, ఆయకట్టు కింది వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల కుటుంబాలు, గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఓసీపీ ఓబీ డంప్‌తో ఓండ్రుమట్టి మేటలు..

ఆర్కేపీ ఓసీపీలో తవ్విన ఓబీ (మట్టి) పోసే డంప్ యార్డు చెరువు పక్కనే ఉంది. దీంతో వర్షాకాలంలో డంప్ యార్డుపై నుంచి నీటితో మట్టి జారీ చెరువులో చేరుతున్నది. దీంతో చెరువంతా ఓండ్రుమట్టితో నిండిపోయింది. దీంతో చెరువులో అడుగులోతు కూడా నీరు నిలువక ఆయకట్టు రైతులకు నీరందడం లేదు. అలాగే చెరువులో చేపల పెంపకానికి అనువుగా లేకుండా పోయింది. దీంతో చెరువుపై ఆధారపడిన 75 మత్స్యకార కుటుంబాల మనుగడ ప్రశ్నార్థంగా మారింది.

యాజమాన్యం పూడికతీయించాలి..

ఓసీపీ ప్రారంభం సందర్భంగా 2008లో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. అనంతరం 2010లో ఓసీపీని ప్రారంభించారు. ఆ సమయంలో గ్రామ ప్రజలకు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు చెరువు పూడికతీయించాలని, చెరువులో నీరు నిలిచేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు, మత్స్యకార కుటుంబాలు వేడుకుంటున్నాయి. పూడిక తీసే పనులు చేపట్టకపోగా, 10 ఏళ్లుగా దాటవేస్తున్నారని వాపోతున్నాయి. గతంలో మందమర్రి ఏరియా జీఎంలను కలిసి మత్స్యకారులు వినతి పత్రాలు కూడా అందించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఓసీపీ పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఇకనైనా చెరువు పూడిక తీసే పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఓపెన్ కాస్ట్ మేనేజర్ సుధీర్ జక్కుల్వార్‌ను వివరణ కోరగా.. చెరువు పూడిక విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని, రైతులు, మత్స్యకారులు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఏ రియా జీఎం కార్యాలయానికి పంపిస్తామ ని, అధికారుల నుంచి అనుమతులు వస్తే పూడిక తీయిస్తామని పేర్కొన్నారు. చెరువు పూర్తిగా డ్రై అయిన తర్వాత పూడిక తీసేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

చెరువు పూడిక తీయాలి..

ఆర్కేపీ ఓసీపీ ప్రారంభం నాడు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణి యాజమాన్యం చెరువు పూడిక తీసి, బాగుచేయాలి. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్లకు గతంలో వినతి పత్రాలు అందచేశాం. పూడిక తీస్తే చెరువుపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలకు మేలు కలుగుతుంది. ఆయకట్టు రైతులకు వ్యవసాయానికి నీరందుతుంది.

- నూనె శ్రీనివాస్, అధ్యక్షుడు, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం, క్యాతనపల్లి

పంటకు నీరందించాలి..

చెరువులో పూడిక చేరి మైదానంలా మారింది. వర్షాకాలం పంటకు నీరు అందేలాలేదు. ఈ యేడాది సింగరేణి యాజమాన్యం పూడికతీసి రైతులకు వర్షాకాలం పంటకు నీరందించాలి. చెరువు మత్తడి వెనుకాల ఉన్న మత్తడి కాలువ పూర్తిగా పూడికమట్టితో నిండిపోయి, పంట పొలాల్లో మేటవేసింది. దీంతో పంటలు వేసుకోవడం కష్టమైతున్నది. మత్తడి కాలువను యాజమాన్య చొరవ చూపి, పూడిక తీయించాలి.

- మల్లెపల్లి గట్టయ్య, రైతు, అమరవాది

బాధితులకు అందుబాటులో ఉండాలి

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న డీసీపీ భాస్కర్

శ్రీరాంపూర్ పోలీస్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధిత ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని, వారిపట్ల మర్యాదగా ప్రవర్తించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ పోలీస్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. రికార్డులు, బ్లూకోర్ట్స్, డయల్ 100 నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. కాలనీల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు చందర్, ఎస్ఐ సంతోష్, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మందమర్రి, ఫిబ్రవరి 8 : సింగరేణిలో పని చేస్తున్న అధికారుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందించాలని సీఎంవోఏఐ కార్యవర్గ సభ్యులు కోరారు. జనరల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో శనివారం సమావేశం నిర్వహించిన సీఎంవోఏఐ కార్యవర్గ సభ్యులు, అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జీఎం జీ దేవేందర్‌కు సమర్పించారు. అధికారులందరికీ వేతనంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీఆర్‌పీ) 2022-23కు సంబంధించి కోలిండియాలో గతేడాది జూన్‌లోనే చెల్లించినప్పటికీ సింగరేణిలో ఇప్పటి వరకు చెల్లించలేదని వారు పేర్కొన్నారు. గతేడాది నవంబర్ 25న అధికారుల సంఘంతో జరిపిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, ఉపాధ్యక్షుడు నాగవర్ధన్, జాయింట్ సెక్రటరీ ఆర్ నరేశ్, కే రవి, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.

రెబ్బెన, ఫిబ్రవరి 8 : తమ సమస్యలను సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని సీఎంవోఏఐ కార్యదర్శి బీ వీరన్న కోరారు. ఈ మేరకు శనివారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. అధికారులందరికీ జీతంలో భాగమైన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే కోల్ ఇండియాలో చెల్లించారని, సింగరేణిలో కూడా త్వరగా చెల్లింపు కోసం ఏర్పాటు చేయాలని కోరారు. సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడు ఎం రమేశ్, ఉజ్వల్ కుమార్ బెహరా, సంయుక్త కార్యదర్శులు నరేశ్, దావూద్ అహ్మద్, కోశాధికారి రవికుమార్, సంయుక్త కోశాధికారి మురళీమోహన్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8 : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం(సీఎంవోఏ) అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి భీమన్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణకు వినతి పత్రం అందించారు. వెంటనే పీఆర్పీ చెల్లించాలని కోరారు. గత నవంబర్‌లో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో తాము యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమ్యలు పరిష్కరించాలని కోరామని చెప్పారు.

జైపూర్, ఫిబ్రవరి 8 : ఎస్టీపీపీ అధికారుల సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, కార్యదర్శి సంతోష్‌కుమార్‌తో కలిసి ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. 2022-23కు సంబంధించి పీఆర్పీ బకాయిలు గతేడాది జూన్‌లో చెల్లించారని, సింగరేణిలో ఇంత వరకు చెల్లించలేదని తెలిపారు. సంస్థ అభివృద్ధిలో కీలకమైన డైరెక్టర్ల విషయంలో న్యాయమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రీయ అవార్డుకు ఎంపిక

వాంకిడి, ఫిబ్రవరి 8 : అంబేద్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డు 2024-25కి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్ ఎంపికైనట్లు అఖిల భారత గురు రవిదాస్ సమతా పరిషత్ శనివారం ప్రకటించింది. 12న ఆదిలాబాద్‌లో అఖిల భారత గురు రవిదాస్ సమతా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే గురు రవిదాస్ 648వ జయంతి సందర్భంగా అవార్డులను అందజేసినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, సాహిత్య వేత్త మధు బావల్కర్ పేర్కొన్నారు. అంబేద్కర్ సామాజిక కార్యక్రమాలను చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నందుకు వారిని ప్రోత్సహించేందుకు అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. మార్చి 21న ఢిల్లీ వేదికగా నిర్వహించే అఖిలభారత గురు రవిదాస్ సమతా పరిషత్ కార్యక్రమంలో సన్మానించనున్నట్లు వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలి

మాట్లాడుతున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఈవో గమన్యుయల్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 8 : ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఈవో గమన్యుయల్ అన్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్ బోర్డు ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు, ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు చాక్ పీస్ ఉపయోగించకుండా ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్ బోర్డును ఉపయోగించి, బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు భారత్, రవి కుమార్, లాలజీ, రాజు, శాంతి కుమారి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్టేషన్‌లో ఫిర్యాదు

ఏసీపీ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, సభ్యులు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 8 : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం చెన్నూర్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘం నాయకులు, సభ్యులతో కలిసి అధ్యక్షుడు సంతోషం గోపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు వెన్నపు రెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శనిగరం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణాలు, గ్రామాల్లో అన్ని కులాలు, మతాలతో కలిసిమెలిసి జీవిస్తున్న రెడ్డి సామాజిక వర్గంపై బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న మల్లన్న వ్యాఖ్యలు తమ మనసును కలిచివేశాయని, రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి చీర్ల సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి తిరుపతి రెడ్డి, అదనపు కార్యదర్శి ములుకల్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పావురానికి ఎంత కష్టమొచ్చే!



కాళ్లకు దారం చిక్కుకున్న పావురం (కుడివైపు), వచ్చిన మిగితా పక్షులు

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 8 : ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పావురానికి కష్టమొచ్చింది. కొద్దిసేపు సేద తీరేందుకు సీసీసీ కార్నర్ సమీపంలోని సెంట్రల్ లైటింగ్ సిస్టం పోల్‌పై నిల్చున్న ఆ పావురం కాలికి పతంగుల దారం చుట్టేసింది. దీంతో ఎటూ వెళ్లలేక, కదల్లేని స్థితిలో కొట్టుమిట్టాడింది. రెండు రోజుల పాటు అక్కడే ఉండిపోయింది. తోటి పావురాలు వచ్చిపోతుండడాన్ని సమీపంలో నివాసముండే పబ్బతినేని కమలాకర్‌రావు గమనించారు. మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఫోన్ చేసి, విషయాన్ని చెపాపరు. వెంటనే స్పందించిన కలెక్టర్ నగరపాలక సంస్థ సిబ్బందితో పావురం కాళ్లకు చిక్కిన దారాన్ని తొలగించారు. దీంత పావురం స్వేచ్ఛగా ఎగిరిపోయింది. పక్షిని కాపాడేందుకు కృషిచేసిన కమలాకర్‌రావును పలువురు అభినందించారు.

కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై గేట్ మీటింగ్

కాసిపేట, ఫిబ్రవరి 8 : మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి హాజరై, కార్మికులనుద్దేశించి మాట్లాడారు. గనిలో బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ చేసే లారీలు సమయానికి అందుబాటులో లేక డంపింగ్ చేయడం వల్ల బొగ్గు క్వాలిటీ తగ్గి సంస్థకు నష్టం కలుగుతుందన్నారు. వెంటనే పై స్థాయి అధికారులు ట్రాన్స్‌పోర్ట్ విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే డైరెక్టర్లు, సీఎండీలను పూర్తి స్థాయిలో నియమించాలని పేర్కొన్నారు. అలాగే కొన్ని జాతీయ సంఘాలు అర్థం లేని తప్పుడు ఆరోపణలతో కార్మికులను అయోమయానికి గురిచేస్తూ ఏఐటీయూసీని కించపరిచేలా మాట్లాడడాన్ని ఖండించారు. బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్, పిట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండపల్లి నర్సయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేశ్, వర్క్‌మన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, జోగు కేతన్, రాజ కొమురయ్య, రాయలింగు, వేణుగోపాల్, సాగర్, నీలయ్య, నర్సిరెడ్డి, తిరుపతి, సురమల వినయ్ కుమార్, దేవులపల్లి శ్రీనివాస్, రత్నం నవీన్, సురేశ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యపై అవగాహన

కౌటాల, ఫిబ్రవరి 8 : సిర్పూర్(టీ) మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆసిఫ్ ప్రభుత్వ ఇంటర్ విద్యపై అవగాహన కల్పించారు. ఇంటర్‌లో ప్రభుత్వం అందిస్తున్న కోర్సులు గురించి పది విద్యార్థులకు వివరించారు. ఆయన వెంట అధ్యాపకులు బూపెల్లి తిరుపతి, రవి, రమేశ్, యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 8 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన జ వహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 9వ తరగతి ప్రవేశ పరీక్షకు 1007 మంది దరఖాస్తు చేసుకోగా, 730 మంది.., ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం 15 79 మంది దరఖాస్తు చేసుకోగా, 1225 మంది పరీక్షకు హాజరయ్యారని వి వరించారు. ప్రవేశ పరీక్ష పారదర్శకంగా జరిగిందని, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు.

బార్‌లో గొడవ.. నలుగురిపై కేసు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 : పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో గల ఓ బార్‌లో జరిగిన గొడవలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. తాండూర్ మండలానికి చెందిన బండారి వంశీ బార్‌లో మద్యం సేవించిన అనంతరం ఫుడ్ ఆర్డర్ ఇవ్వగా, ఆలస్యం కావడంతో ప్లేట్‌ను కిందపడేశాడు. తమను చూసే ప్లేట్‌ను పడేశాడని పక్క టేబుల్ వద్ద మద్యం తాగుతున్న పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన అల్లి సాగర్, అతని స్నేహితులు ఒక్కసారిగా వంశీపై బీరు సీసాలతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. దీంతో తల, కనుబొమ్మలు, కుడి చెంప, పొట్ట భాగంలో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వంశీ ఫిర్యాదు మేరకు అల్లీ సాగర్‌తో పాటు బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లికి చెందిన రత్నం సోమయ్య, అంబేద్కర్‌నగర్‌కు చెందిన మామిడి అన్నమయ్య, ఫౌషిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

ఎడ్ల బండి ఢీకొని ఒకరు మృతి

వాంకిడి, ఫిబ్రవరి 8 : ఎడ్ల బండి ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని పటగూడ గ్రామంలో చోటు చేసుకున్నది. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. కోపగూడకు చెందిన సిడాం మంగు (35) తాపీ మేస్త్రి. శుక్రవారం పనులు ముగించుకొని వాంకిడి నుంచి బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పటగూడ సమీపంలో అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని ఢీ కొట్టాడు. ఛాతిపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మంగు భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెరుగైన విద్యనందించాలి

కౌటాల, ఫిబ్రవరి 8 : విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఎంఈవో గావుడే హన్మంతు పేర్కొన్నారు. కౌటాల, కుంబారి ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులకు రాగి జావ, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. కౌటాల, కుంబారి హెచ్ఎంలు గణపతి, దీక్షను అభినందించారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

నస్పూర్, ఫిబ్రవరి 8 : నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సభలో జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, సహాయకార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా